నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES




కుందన్‌వానిపల్లి గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

# ఉద్యమాల గడ్డ గులాబీ అడ్డా

## దుబ్బాకలో ఎగిరేది 'గులాబీ' జెండానే...



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

ఉద్యమాల గడ్డ దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానేనని బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణంలో బుధవారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, బూత్ కమిటీ ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే బలం, బలగమని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని కార్యకర్తలను కోరారు. బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని నమ్మవద్దని సూచించారు. దుబ్బాకను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. – దుబ్బాక/దుబ్బాక టౌన్, అక్టోబర్ 25

8

- అభివృద్ధి నాది.. ఎన్నికల్లో మెజార్టీ మీది
- బీజేపీ అధర్మంపై.. బీఆర్‌ఎస్ యుద్ధం
- బీఆర్‌ఎస్‌కు బలం.. బలగం పార్టీ శ్రేణులే...
- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేసుకుందాం
- దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- దుబ్బాకలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం



దుబ్బాకలో సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జిలు

# బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. అక్కన్నపేట మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని కేవలం సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసి చూపించారన్నారు. ప్రతిపక్షాలు అడ్డగోలు హామీలు ఇస్తున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఓటువేసి బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఒక్క చాన్స్ అంటూ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం ఎన్ని కోట్లు కేటాయించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. – అక్కన్నపేట, అక్టోబర్ 25

## అధికార దాహంతో ప్రతిపక్షాలు

- కాంగ్రెస్‌కు చాన్స్ ఎందుకు ఇవ్వాలి...?
- ఎన్నికల తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- అక్కన్నపేట మండలంలో ఉప్పెనలా ఎన్నికల ప్రచారం
- 'కారు'కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

8



అక్కన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారానికి ఉప్పెనలా తరలివస్తున్న ప్రజలు

# బీఆర్‌ఎస్‌లో చేరికలు

- దుబ్బాక, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు షాక్
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీపార్టీలో చేరినట్లు ప్రకటన

3



బీఆర్‌ఎస్‌లో చేరిన దుబ్బాక మండలం చీకోడు గ్రామ యువకులతో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- విధి నిర్వహణలో ఎలాంటి అవరోధాలు లేకుండా పనిచేయాలి
- ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: జిల్లా ఎన్నికల అధికారి పీజే పాటిల్
- కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణ కోసం అధికారులకు శిక్షణ

2




మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్